## హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేద్దాం

### డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడోయాత్ర ఈనెల 2న జిల్లాకు చేరుకుంటుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. 2న జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గానికి యాత్ర చేరుకుంటుందన్నారు. రేవంత్‌రాకతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలలో వణుకు పుడుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సిఎం కెసిఆర్ దొరల పాలనకు చమరగీతం పాడాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. రేవంత్‌రెడ్డి చేపట్టిన జోడో యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మార్చి 2 నుంచి శ్రీవీరభద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

**రాయపోల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** భక్తుల కొంగుబంగారంగా విరాజల్లుతున్న శ్రీవీరభద్రస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. మండలంలోని వడ్డేపల్లిలోని దేవాలయాన్ని రంగు రంగులతో అందంగా అలంకరించి విద్యుత్‌కాంతులతో సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. వడ్డేపల్లితోపాటు ఇతర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణం, రథోత్సవం రోజు మొక్కులు చెల్లించుకుంటారు. మార్చి రెండోతేదీన ఆలయ ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపస్థానం, రుత్విక్ వర్ణం, అంకురారోహణం, అన్నపూజ, ఆకుపూజ, సాయంకాలం ఉమామహేశ్వర కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేస్తారు. రాత్రి పొన్న సేవ ఉంటుంది. మార్చి మూడవ తేదీన అగ్నిగుండాలు, స్వామివారి రథోత్సవం,గెలుపు, రుత్వీక్ సన్మానం, సాయంత్రం దోపుసేవ ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని గ్రామ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించి, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



మంత్రి హరీష్‌రావును కలిసిన బడంపేట గ్రామస్థులు

## రూ. 2 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు

### -బడంపేటలో మహిళా సమైఖ్య భవనానికి రూ. 15లక్షలు
### -బడంపేట గ్రామస్థులతో ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**జహీరాబాద్(కోహీర్), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని బడంపేట గ్రామంలోని శ్రీరాచన్నస్వామి ఆలయంలో 2 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. మంత్రి హరీష్‌రావు బడంపేట గ్రామంలో కొనసాగుతున్న జాతర మహోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. మంత్రి జాతరకు హాజరైనందుకు కృతజ్ఞతగా గ్రామస్థులు హైద్రాబాద్‌లోని మంత్రి నివాసానికి వెళ్లి కృతజ్ఞతులు తెలుపగా మంత్రి గ్రామస్థులకు మరో శుభ వార్త వినిపించారు. ఆలయ ప్రాంగణంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధిపనులను త్వరలో ప్రారంభిస్తామని, గ్రామంలో మహిళా సమైఖ్య భవన నిర్మాణానికి మరో 15 లక్షలరూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారలకు మంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఆలయాభివృద్ధికి తమ వంతు సహకరిస్తున్న మంత్రి, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, నామ రవికిరణ్, ఆలయ ధర్మకర్తలు రాజు స్వామి, బయిన జగన్న, బడంపేట పార్టీ అధ్యక్షులు రఘుపతిరెడ్డి, శివమూర్తి ఆస్వామి, మాజీ సర్పంచ్ కోహీర్ శంకర్ పాల్గొన్నారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

### -ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మార్చి 1వ తేదీ నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ప్రజలు ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు,ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

## సంగారెడ్డిలో సఖీ కేంద్రం తనిఖీ



సంగారెడ్డిలో సఖీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని సఖీ కేంద్రాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు తనిఖీ చేశారు. సఖీ కేంద్రం పరిసరాలను కలియ తిరిగి పరిసరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఓ బాధితురాలితో న్యాయమూర్తి హన్మంత్‌రావు మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. న్యాయసహాయం కోసం జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స కౌన్సిల్ దేవిదాస, అసిస్టెంట్ లీగలనఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ విశ్వంబర్‌రావు, కుమారి అశ్విని, సఖీకేంద్రంలో కో-ఆర్డినేటర్ కల్పన, లీగల్ కౌన్సిల్ నీలిమ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల్లో మొక్కల పెంపకం భేష్

### -పర్యటనకు వచ్చిన అధికారుల ప్రశంసలు

**ములుగు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** తెలంగాణలో మొక్కల పెరుగుదల గురించి ప్రభుత్వం కృషిబాగుందని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ప్రశంసించారు. మంగళవారం మండలకేంద్రమైన ములుగులోని నర్సరీని, పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణాన్ని ఏపిడి కౌసల్యాదేవి, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అర్జున్‌గౌడ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గ్రామీణ హరితహారంపై శ్రద్ధ చూపిస్తూ హరిత విప్లవాన్ని తలపిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపిటిసి బొడ్డు ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శాంతి తదితరులు పాల్గొన్నారు.

### పేదల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రధాని మోడీ సర్కారు

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దకోడూరు,చంద్లాపూర్ గ్రామాలలో మంగళవారం బిజెపి అధ్వర్యంలో శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, గూడులేని పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రంగ నాయకసాగర్ భూనిర్వాసితులను అదుకోవడంలో మంత్రి హరీష్‌రావు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా వ్యతిరేకపాలన సాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్రంలోని మోడీ సర్కారు పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు.కార్యక్రమంలో నాయకులు పిట్ల పర్శరాములు, సురగోని శేఖర్‌గౌడ్, భూమేష్‌గౌడ్, రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శివరాం గౌడ్, నాగరాజు, శ్రీనివాస్,శంకర్‌బాబు,తిరుపతి, రవీందర్,మల్లయ్య, బాలయ్య, రమేష్, కర్ణాకర్, మల్లేశం, హనుమంతు వెంకటయ్య పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**కొండపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెలికట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అరేపల్లి గ్రామంలో మంగళవారం గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరైన రూ.15 లక్షల సీసీ రోడ్డు పనులను ఎంపిపి ర్యాగల సుగుణ దుర్గయ్య ప్రారంభించారు. సిఎం కెసిఆర్ మంత్రి హరీష్‌రావుల సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని అమె తెలిపారు. సీసీ రోడ్డు పనులలో నాణ్యతలోపించకుండా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూనె కుమార్,బూరుగుల సురేందర్‌రావు, తిరుపతిరెడ్డి, కార్యదర్శి నర్సింలు, దేశిరెడ్డి రామచంద్రారెడ్డి,కోడెల గిరి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో మెరిసిన సిద్దిపేట జిల్లా

- 2023 దేశ వ్యాప్త స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రథమ స్థానం
- త్రైమాసిక ఫలితాల్లో పల్లెప్రగతితో జిల్లాకు నాల్గో స్టార్ కేటగిరి
- ప్రజాప్రతినిధులు, అధికారులను అభినందించిన మంత్రి హరీష్‌రావు




**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశవ్యాప్త స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 ర్యాంకులలో భాగంగా మొదటి త్రైమాసిక ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మొదటిస్థానంలో నిలిచింది. పల్లె ప్రగతి త్రైమాసిక ఫలితాల్లో జిల్లాకు నాల్గో స్టార్ కేటగిరి దక్కింది. సిఎం కెసిఆర్ విజన్‌తో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రగతితోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పల్లె ప్రగతి కార్యక్రమాలను పకడ్బంధీగా అమలుచేయడం ద్వారానే గ్రామాలు సంపూర్ణ స్వచ్ఛ పంచాయతీలుగా రూపుదిద్దుకోవడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి, పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పంచాయతీల్లో మరుగుదొడ్ల సౌకర్యం, ఘన,ద్రవ వ్యర్థాల ఏర్పాట్లు అమలు చేయడం ద్వారా జిల్లా మూడవ స్టార్ కేట గిరీ నుంచి నాల్గో స్టార్ కేటగిరికి రావడం జరిగిందన్నారు. మొదటి త్రైమాసిక ఫలితాల్లో దేశ వ్యాప్తం గా అన్‌లైన్‌లో నమోదైన వివరాల ప్రకారం జిల్లా దేశ వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా రెండో స్థానం, కేరళ రాష్ట్రంలోని కొట్టాయం జిల్లా మూడో స్థానంలో నిలిచింది. కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బందికి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను మంత్రి అభినందించారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిఎం కెసిఆర్

### మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** దుబ్బాకప్రాంతాన్ని మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లతో కూడవెల్లివాగును నింపి మిడ్ మానేరు దాకా నిత్యం జీవనదిలాగా సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయిబాలాజీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మిరుదొడ్డి,అక్బర్‌పేట-భూంపల్లి, తొగుట, దౌల్తాబాద్ మండలాలకు చెందిన 166 మంది లబ్ధిదారులకు ఎంపి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు,జడ్పీ చైర్మన్ వేలేటి రోజాశర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎంపిపి గజ్జల సాయిలుతో కలిసి కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలు చేపట్టి సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అయుష్మాన్ భవ పథకం కింద రూ. 5లక్షల వరకు ప్రైవేటు కార్పొరేట్ అసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతుందని ఈ పథకంలో అందరూ చేరేలా సర్పంచ్‌లు చొరవ తీసుకొని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ అధార్ అనుసంధానం చేయించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, వివిధపార్టీల శ్రేణులు భాస్కరాచారి, రాములు, సుతారి నర్సింహులు, ఉదయశ్రీ, వీరేశం, సుజాత, తోట అంజిరెడ్డి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

**బాధితుడికి పరామర్శ**

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం జ్ఞానేశ్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా మంగళవారం ఆయన స్వగృహంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. జ్ఞానేశ్వర్ అరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సుతారి నర్సింలు, భాస్కరాచారి, తుమ్మల బాలరాజు, దార మల్లయ్య, దార స్వామి ఉన్నారు.



దామరకుంటలో పర్యటిస్తున్న అధికారుల బృందం

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బాగుంది

### -జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు

**మర్కుక్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామీణ ప్రాంతాలలో చేస్తున్న అభివృద్ధి బాగుందని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ కుమార్‌తమ్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దామరకుంట, మర్కుక్‌లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. దామరకుంట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మర్రికుంట ప్రాంతంలో జరిగిన పనులను పరిశీలించి జాతీయ ఉపాధిహామీ కూలీలతో వారు ముచ్చటించారు. అనంతరం మర్కుక్ నర్సరీని, గ్రామ పల్లె ప్రకృతి వనంతో పాటు రైతువేదిక, డంపింగ్‌షెడ్, స్మశానవాటికలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మారుమూల పల్లెల్లో ప్రజల అవసరాలకు తగ్గట్టు అభివృద్ధి జరిగిందని కొనియాడారు. గ్రామ పల్లె ప్రకృతి వనాలు చూడముచ్చటగా ఉన్నాయని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు మున్నావర్‌హైమద్, అడీషనల్ పిడి కౌసల్యాదేవి, సర్పంచ్‌లు భాస్కర్, గాయత్రిబాల్‌నర్సయ్య, ఎంపిడిఓలు ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళకు సంబంధించిన పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్సన్నపేటలో మధ్యప్రదేశ్ సర్పంచ్‌ల బృందం పర్యటన

**మర్కుక్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** సిఎం దత్తత గ్రామం నర్సన్నపేటలో మంగళవారం మధ్యప్రదేశ్ సర్పంచ్‌ల బృందం పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాధవిరాజిరెడ్డి సర్పంచ్‌ల బృందానికి స్వాగతం తెలిపి అభివృద్ధి పనులపై వివరించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి 90వేల లీటర్ల ట్యాంకు ద్వారా, 40వేల లీటర్ల ట్యాంకు ద్వారా ఉదయం, సాయంత్రం వదలడం జరుగుతుందని తెలిపారు. సానిటేషన్ ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్‌యార్డుకు తరలిస్తామని పేర్కొన్నారు. తడిచెత్తను వర్మికంపోస్టు ఎరువుగా తయారుచేసి మొక్కలకు వేయడం జరుగుతుందన్నారు. గ్రామంలోని పలు కాలనీలను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ గిరిధర్, డీఈ సుమలత, ఏఈ తిరుమల్‌రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ కృష్ణవేణి, వార్డు సభ్యులు కనకరాజుయాదవ్, యాకమ్మ, రూప, బాలమణి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నీరుగంటి నర్సింలు, నాయకులు రాంరెడ్డి, ఎల్లారెడ్డి, మహేందర్, నారాయణరెడ్డి, యాదవరెడ్డి, మహిపాల్‌రెడ్డి, దేశాయ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




నర్సన్నపేట గ్రామపంచాయతీ వద్ద మధ్యప్రదేశ్ సర్పంచ్‌ల బృందం



సమావేశానికి హాజరుకాని కౌన్సిలర్లు

## సమస్యలను చైర్మన్ పట్టించుకోవడంలేదు

### -సర్వసభ్య సమావేశానికి 13 మంది కౌన్సిలర్లు గైర్హాజర్

**గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిపై గత నెల రోజుల క్రితం మున్సిపల్ పాలకవర్గ సభ్యులు 13 మంది అవిశ్వాస తీర్మాన పత్రాన్ని కలెక్టర్‌కు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పటి నుండి మొదటిసారి మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అధ్యక్షతన కార్యాలయంలో ప్రతినెలా నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి 13 మంది కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో మరోసారి మున్సిపల్‌లో చర్చనీయాంశంగా మారింది. గైర్హాజర్ అయిన కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ వార్డుల్లో సమస్యలను, అభివృద్ధిపనులను చైర్మన్ పట్టించుకోవడంలేదని, ఎజెండాల విషయంలో మమ్మల్ని సంప్రదించకుండానే ఆమోదం తెలుపుతున్నారని, వార్డు కౌన్సిలర్లమైన తాము వార్డు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడంలేదని వాపోయారు. మున్సిపల్ చైర్మన్‌పై వ్యతిరేకంతోనే కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి దించే వరకు సమావేశాలకు హాజరుకామని కరాకండిగా తేల్చిచెప్పారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

**శివ్వంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం నిర్వహించిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లడం జరిగింది. ఈ సందరర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో కార్మికులుగా పనిచేస్తున్న వారందరూ పేదవారే అని, మూడు నెలల నుండి జీతాలు లేక వారి కుటుంబాలు దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన అన్నారు. వెంటనే గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేల వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రతి ఒక్కరికి రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గ్రామ పంచాయితీ కార్మికులపై అధికారుల, రాజకీయ నాయకుల వేధింపులు వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పానగారి శంకర్, వెంకటేష్, నర్సింలు, పద్మ, సత్తయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి.. తీవ్ర గాయలు

**దుబ్బాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని మరో ద్విచక్ర వాహనంతో ఢీకొట్టగా కింద పడిన వ్యక్తిని రాళ్లు, కర్రలతో కొట్టి చంపే ప్రయత్నం చేసిన ఘటన దుబ్బాక మండల పరిధిలోని కమ్మర్‌పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ బత్తుల మహేందర్ కథనం ప్రకారం... కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన పయ్యావుల దేవయ్య రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ఒగ్గు పూజారిగా పనిచేస్తున్నారు. రేకులకుంట మల్లన్న ఆలయంలో ఒగ్గు పూజారుల నియామకం సంబంధించి కొన్ని కుటుంబాల మధ్య గత కొంత కాలంగా వివాదం కొనసాగుతుందని తెలిపారు. దేవయ్య సోమవారం పనిమీద కమ్మర్‌పల్లి నుంచి తన టివిఎస్ ఎక్సెల్ వాహనంపై దుబ్బాకకు వస్తుడంగా గ్రామ శివారులో అదేగ్రామానికి చెందిన గంగారాజు ద్విచక్ర వాహనంతో దేవయ వాహాన్ని ఢీ కొట్టడంతో అయన కింద పడిపోయినట్లు తెలిపారు. వెంటనే చెట్ల పొదల నుంచి మరో నలుగురు వ్యక్తులు బాలమల్లు, వెంకట్, నరేష్, రాజయ్యలు వచ్చి దేవయ్యను చెట్ల పొదల్లోకి లాకెళ్లి రాళ్లు, కర్రలతో కొట్టి గాయపరిచినట్లు ఎస్ఐ వివరించారు. గాయాలపాలైన దేవయ్యను వెంటనే 108లో సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆటో స్కూటర్ ఢీ-వ్యక్తి మృతి

**జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఆటో స్కూటర్ ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం పట్టణ శివారులోని పస్తాపూర్ చౌరస్తా వద్ద చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... రంజోల్ గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి(40) ద్విచక్ర వాహనంపై జహీరాబాద్ నుంచి రంజోల్ గ్రామం వైపు వెళుతున్న క్రమంలో సత్యానారాయణరెడ్డి ఆటోలో ఇనుప రాడ్లను లోడ్ చేస్తుండగా ఆటోను బలంగా ఢీకొన్నాడన్నారు. ఆటోలో లోడ్ చేస్తున్న ఇనుప చువ్వలు సత్యానారాయణరెడ్డి గొంతులోకి గుచ్చుకోవడంతో సత్యనారాయణరెడ్డి అక్కడికి అక్కడే మృతి చెందడన్నారు.

# అభివృద్ధి సంక్షేమంలో దూసుకెళ్తున్నాం

### త్వరలో 10 కోట్లతో గోసముద్రం సుందరీకరణ
### రూ.20 కోట్ల 51 లక్షల 89 వేలతో మెదక్ మున్సిపల్ బడ్జెట్
### -ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, హాజరైన కౌన్సిలర్లు, అధికారులు

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** నూతనంగా మెదక్ జిల్లా ఏర్పడ్డ తరువాత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు దూసుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. చక్కటి విశాలవమైన రహదారులతో పాటు, రహదారులకు ఇరు వైపులా మొక్కలతో మెదక్ పట్టణాన్ని సుందరీకరిస్తున్నామని, త్వరలో 10 కోట్ల వ్యయంతో గోసముద్రాన్ని సుందరీకరిస్తూ పెద్దలు, పిల్లలకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించేలా చక్కటి పార్కులు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన జరిగిన 2023-24 సంవత్సరపు మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 కోట్ల 51 లక్షల 89 వేల రూపాయలతో రూపొందించిన 2023-24 సంవత్సరపు అంచనా బడ్జెట్‌ను ఆమోదిస్తూ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి త్వరలో రానున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని నిధుల మంజూరు చేసే అవకాశం ఉన్నందున బడ్జెట్ అంచనాలను మరో 10 కోట్లు పెంచుతూ ఆమోదించుటకు సమావేశం తీర్మాణించింది. అదేవిధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 27 కోట్ల 02 లక్షల నుండి 16 కోట్ల 68 లక్షల 81 వేలకు సవరించిన బడ్జెట్‌కు సభ ఆమోదం తెలిపింది. ఇందులో ఆస్తి పన్ను, అసైన్డ్ రెవిన్యూ ద్వారా 6 కోట్ల 64 లక్షలు, అద్దెలు, టౌన్ ప్లానింగ్, సానిటేషన్, ఇంజనీరింగ్ తదితర పన్నేతర వనరుల మార్గాల ద్వారా 6 కోట్ల 13 లక్షల 89 వేలు, డిపాజిట్లు, అడ్వాన్స్‌ల ద్వారా 24 లక్షలు, నాన్ ప్లాన్, ప్లాన్, ఇతర గ్రాంటుల ద్వారా 7 కోట్ల 50 లక్షలు వస్తాయని అంచనా వేశామని ఆమె తెలిపారు. కాగా ఇందులో జీతాలు, వేతనాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్, హరితహారం కార్యక్రమాలకు 8 కోట్ల 24 లక్షల 33 వేల ఖర్చు చేయుటకు ప్రతిపాదించామన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్, పరిపాలన, టౌన్ ప్లానింగ్ విభాగాల ద్వారా 1 కోటి 56 లోల 23 వేలు, వార్డు వారీగా, ప్రజా సౌకర్యాలు తదిరత వాటికి 2 కోట్ల 92 లక్షల 32 వేల, ప్లాన్, నాన్ ప్లాన్ తదితర గ్రాంట్ల క్రింద 7 కోట్ల 50 లక్షలు, డిపాజిట్లు, రుణాల చెల్లింపులకు 27 లక్షలు ఖర్చు చేయనున్నామని, 2 లక్షల ఒక వేయి మిగులు బడ్జెట్ ఉంటుందన్నారు. సుభాష్ రోడ్, నర్సిఖేడ్ రోడ్, దాయర రోడ్ విస్తరణ పనులతో పాటు వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల వంటి నిర్మాణ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపడతామని అన్నారు. ప్రజలు మనమీద పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మురికి వాడల నుండి ప్రతి వార్డు శుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేస్తుండాలని, వర్షపు నీరు ఆగకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లడుతూ వాస్తవిక బడ్జెట్ రూపొందించామని, ప్రతిపాదించిన అంచనాలకు అనుగుణంగా నిధులు సమీకరించడంతో పాటు నిర్ధష్టమైన పనులు చేపట్టి సకాలంలో ఖర్చు చేయుటలో శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడ్డ తరువాత రైలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, గురుకుల పాఠశాలలు తెచ్చుకున్నామని, త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోనున్నామని అన్నారు. అందరి సహకారంతో బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందని, ఇకముందు కూడా అందరం అభివృద్ధి పథంలో చేయిచేయి కలిపి పనిచేద్దామని అన్నారు. అనంతరం జరిగిన పురపాలక సంఘ సాధారణ సర్వ సభ్య సమావేశంలో పలు ఎజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎర్ర చెరువులో ఆందోళన చేస్తున్న మత్స్యకార సంఘం ప్రతినిధులు

## ఐనాపూర్ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో పోసిన మట్టిని తీయించాలి

**కొమురవెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండలపరిధిలోని ఐనాపూర్ ఎర్ర చెరువులో ఎఫ్‌టిఎల్ పరిధిలో పోసిన మట్టిని వెంటనే తొలిగించాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి డిమాండ్ చేశారు. మంగళవారం ఐనాపూర్ ఎర్రచెరువు వద్ద మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాకతీయలో ఎర్రచెరువును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎర్రచెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో కొందరూ మట్టి పోయడం వల్ల చెరువు విస్తీరణం కుదించకపోతుందని, నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు భూగర్భ జలాలు, మత్స్య సంపదపై ప్రభావం చూపుతుందని వాపోయారు. కార్యక్రమంలో తేలు నర్సింహులు, మల్లం బాలయ్య, కుక్కల సత్తయ్య, పాశం చంద్రయ్య,నర్సింహులు, యాదగిరి, సాయిలు, వార్డు సభ్యులు దండు బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



కొత్తపల్లిలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**రాయపోల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పాలిట శాపంగా మారాయని, ఈ రెండు పార్టీలను గద్దెదించి ఇంటికి సాగనంపితేనే ప్రజలకు విముక్తి కలుగుతుందని అన్నారు.దేశంలో నిత్యవసర సరుకుల ధరలు అకాశాన్ని అంటాయని పేద ప్రజలు కొనలేని పరిస్థితి నేలకొందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లి చూసిన 8 ఎళ్ల కిందట ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్, బిజెపిఎమ్మెల్యేలు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపించారు. మళ్లి దుబ్బాకలో అభివృద్ధి పనులు జరగలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని, పేదప్రజలను అదుకునేది ఒక కాంగ్రెస్ పార్టే అని స్పష్టం చేశారు.అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాల శ్రీనివాస్, సుధాకర్, క్రిష్ణాగౌడ్, పడాల రాములు, పుర్ర నర్సింలు, ఎల్లం, భాస్కర్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** పట్టణంలోని ఏడవవార్డు పరిధిలో నెలకొల్పిన కంటివెలుగు శిబిరాన్ని మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ చిత్తారి పద్మలు పర్యవేక్షించి ప్రజలను ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చారని ఆకుల రజితవెంకన్న పేర్కొన్నారు, కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి,కమిషనర్ సుంకె రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడాటిపల్లిలో ప్రజా గోస..బిజెపి భరోసా...



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**అక్కన్నపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసిత యువతకు తెలంగాణ ప్రభుత్వం అన్యాయం తలపెడతోందని జిల్లా శక్తికేంద్ర ఇంచార్జి నల్ల మహేందర్‌రెడ్డి,మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి అన్నారు.మంగళవారం నాడు గుడాటిపల్లి గ్రామంలో ప్రజాగోస బజెపి భరోసాకార్యక్రమాన్ని నిర్వహించారు.నిర్వాసితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపటుతున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,మోర్చామహిళా కార్యదర్శి మెడబోయిన స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : సర్పంచ్



గ్రామస్తురాలిని సన్మానిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ కర్రావుల సరోజన అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెరుకంబడ గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మూడురోజులుగా గ్రామస్తులకు, పంచాయతీ కార్యదర్శులకు ఇంకుడు గుంత, నీటిపొదుపు, పచ్చదనం పరిశుభ్రత వంటి పలు అంశాలపై స్వచ్ఛ భారత్ మిషన్ కో-అర్డినేటర్స్ చెన్నారెడ్డి, సత్యనారాయణలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. ఇంటి చుట్టూ అకు కూరలు, పూల మొక్కలు నాటుకోవడంతో పరిసరాలు అహ్లాదకరమైన వాతావరణం ఎర్పడుతుందన్నారు. అనంతరం గ్రామంలోని ఓ ఇంటి పరిసరాలను పరిశీలించి నీరు వృధాగా పోకుండా ఇంటి చుట్టూ పూల మొక్కలు, కూరగాయాలు, అకు కూరల మొక్కలను నాటిని గృహినిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శులు, నాయకులు కర్రావుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా సిఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్సీ

**గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పథకం (సిఎం ఆర్ఎఫ్)తో పేదలకు ఆర్థికంగా భరోసా కలుగుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన గంగమ్మకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.48వేల చెక్కును మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండడానికి సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్రె సాయిరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పట్టణ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేశ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ గుజ్జ వెంకటేశం, 15వ వార్డు జనరల్ సెక్రటరీ కొనమైన రమేష్, గుజ్జేటి రాజు, బింగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న ఆకుల రజిత



ఇంగ్లీష్‌మీడియం పాఠశాలో నమూనాను ప్రదర్శన



మంజీరా విద్యాలయంలో...



వివేకానంద విద్యాలయంలో

# ఘనంగా పాఠశాలల్లో సైన్స్ దినోత్సవం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** సర్ చంద్రశేఖరవెంకటరామన్ 'రామన్ ఎఫెక్ట్'ను ఆవిష్కరించిన రోజును ఫిబ్రవరి 28న సైన్స్‌డే దినోత్సవంగా ప్రకటించగా మంగళవారం పట్టణంలోని సర్‌సివి రామన్, మాంటిస్సోరి క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్, కేరళ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస రెడ్డితో కలిసి విద్యార్థులు తయారు చేసిన ఉపకరణాల నమూనాలను తిలకించారు.కేరళ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ఉపకరణాల నమూనాలను వారి పోషకులు చూసి పిల్లల మేధస్సును అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్ సివిరామన్ పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ కాయిత నారాయణరెడ్డి, పున్న పద్మ,కేరళ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ అల్లె శైలెందర్, ప్రిన్సిపాల్ బుర్ర రాజేందం,మాంటిసోరి క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మన్నాన్, వైస్ ప్రిన్సిపాల్ ఎలిసి జోస్ పాల్గొన్నారు.

**బాలుర డిగ్రీ కళాశాలలో...**

**గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో మంగళవారం సర్ సివి.రామన్ పేరు మీద జరపబడుతున్న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ సర్ సివి.రామన్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్‌బాబు, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీధర్, ప్రవీణ్, రాంచంద్రం, పెద్దిరాజు, మార్కండేయ, కవిత, లావణ్య,



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న

సాయికృష్ణ, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో 2 : మంజీరా విద్యాలయంలో విద్యార్తులు తయారు చేసిన సైన్స్ పరికరాలు

**మంజీరా విద్యాలయంలో...**

**రామాయంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** పట్టణంలోని మంజీరా విద్యాలయంలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.వి. రామన్ విగ్రహాన్ని తయారు చేయడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు 180 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఇందులో బాగంగా కరోనా హ్యాండ్ వాష్, టైమర్, రోబోట్, రాకెట్ లాంచర్, డయాలసిస్ చేసే విధానం, ఏటీఎం, గడ్డి కత్తిరించే మిషన్లు, రైలు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సిగ్నల్స్, కుక్కకాటు నిరోధించే విధానాలు, సర్వావరణ కాలుష్యం, నియంత్రణ, త్రిడి హాలోగ్రామ్, మంజీరా ఆంపీ థియేటర్‌లో సోలార్ సిస్టం ప్రదర్శన, చిరుధాన్యాల ఉపయోగాలు, నీటి జలపాతం తదితర ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో భాగంగా పట్టణ ఎస్ఐ-2 రాంచందర్ నాయక్ అతిథిగా వచ్చి, ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీనివాస్, రమేష్, జాన్ నాయక్, అనిల్, శ్రీశైలం, మౌనిక, మీనా, సాగరిక, రమ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద విద్యాలయంలో....**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులంతా కలిసి దాదాపు 200లకు పైగా సైన్స్ ప్రాజెక్టులను తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి రామాయంపేట ఎస్ఐ రంజిత్ ముఖ్య అతిథిగా వచ్చి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్‌కుమార్, రవీందర్, సైన్స్ ఉపాధ్యాయులు రాంప్రసాద్, సతీష్, అరుణదేవి, హర్ష మరియు ఉపాధ్యా సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం : సంతోష్‌గుప్త

**గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** దానధర్మాలలో అన్నదానం గొప్ప కార్యక్రమని ఫ్రెండ్స్ ఫర్ యు అధ్యక్షుడు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా యువజన అధ్యక్షుడు నేతిచిన్న సంతోష్‌గుప్త అన్నారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఇందిరాపార్కు వద్ద గజ్వేల్-ప్రజ్ఞాపూర్ వైశ్య సంఘం, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌సి.సంతోష్‌గుప్త మాట్లాడుతూ ఆకలితో ఉన్న అన్నార్థులకు అన్నదానం చేయడం మహత్తర కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిత సత్యనారాయణ, కొమురవెల్లి ప్రవీణ్, ఉత్తునూరి సంపత్, కైలాస ప్రశాంత్, ఉమేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆరిఫ్, వెంకట్, బాలేష్, సురేష్, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

## పేదింటి అడబిడ్డకు పెళ్లికానుకగా 'కళ్యాణలక్ష్మీ'

**బెజ్జంకి, ఫి బ్రవరి 28, ప్రభాతవార్త :** పేదింటి అడబిడ్డలకు పెళ్లి కానుకగా ప్రభుత్వం రూ. లక్ష 106 అందజేస్తూ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండారం, కల్లేపల్లి, బెజ్జంకి, నర్సింహుల పల్లే, దాచారం గ్రామాల్లో పర్యటించి కళ్యాణ లక్ష్మీ పథకం లబ్దిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి చెక్కులతో పాటు చీరలను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో వివాహ వేడుక భారం అవకూడదనే స ంకల్పంతో సిఎం కెసిఆర్ అందించిన గొప్ప పథకమే కళ్యాణలక్ష్మీ అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, పాకాల మహిపాల్‌రెడ్డి, కచ్చు రాజయ్య, చెట్టి లావణ్య, దారం లక్ష్మీ, కుసుంబ అంజవ్వ, పెంటమీది శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్,తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, శేఖర్‌బాబు, దీటి రాజు, తిరుపతి, అర్జున్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బోనాలు



బోనాలను ఊరేగిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ మాత బోనాల ఊరేగింపు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. తొలి రోజు హోమం, రెండవ రోజు కళ్యాణం, మూడో రోజు బోనాల ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, గౌడ సంఘం బాధ్యులు భూమా గౌడ్, రవీందర్‌గౌడ్, సత్యగౌడ్, నరేందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, యాదాగౌడ్, నారాగౌడ్, సుబాష్‌గౌడ్, వెంకటగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రజక సంఘం చేయూత

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన రాచమల్ల విజయ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ రజక సంఘం నాయకులతో కలిసి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘం తరపున రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలు విజయ రజక సంఘం మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ సతీమణి కావడంతో తమ సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామని, శ్రీనివాస్‌కు అండగా రజక సంఘం ఉంటుందని తెలిపారు. పరామర్శించిన వారిలో మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి రాజశేఖర్, రాచకొండ యాదగిరి, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు కనకయ్య, సీతయ్య, అలిరాజపేట గ్రామ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, రజక సంఘం నాయకులు పాండు, పరదేశి బిక్షపతి, నాగరాజు, తీగుల్ గ్రామ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



పట్టణంలో కొవ్వొత్తు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## జహీరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

**జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మెడికో దారావత్ ప్రీతి నాయక్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ, ప్రీతి ఆత్మకు శాంతి కలగాలని మంగళవారం పట్టణంలో టిబేస్, బంజారా నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిబేస్, బంజారా నాయకులు తులసిరామ్ రాథోడ్, అర్జున్ చౌహాన్, తుకారాం చౌవాన్, హన్మంతు పవార్, హీరు రాథోడ్, మారుతి రాథోడ్, దేవిసింగ్ రాథోడ్, సుభాష్ రాథోడ్, జైసింగ్ రాథోడ్, హీరాలాల్, కిషన్ చవ్హన్, విశ్వనాథ్, నర్సింగ్ పవార్, పెంట్యానాయక్, కిషన్‌బానోత్, ధల్‌సింగ్‌రాథోడ్, లాల్‌సింగ్ పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర కార్మికులందరికీ కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని కెజిబివిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందిని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెజిబివిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి గుర్తింపు కార్డు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా ప్రమాదబీమా, బస్‌పాస్‌ల సౌకర్యం, బదిలీ సౌకర్యం కల్పించి ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. దేశంలో సంపద సృష్టిస్తున్నది శ్రమజీవులేనని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెప్పున్నప్పటికీ ఎక్కడా అమలుపర్చడంలేదని, శాశ్వత ప్రాతిపదికన కీలక పనులలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పద్ధతి పెట్టవద్దని కోర్టులు అనేక తీర్పులు ఇచ్చినా కేంద్ర ప్రభుత్వానికి పట్టడంలేదని విమర్శించారు. మార్చి 5న జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మరాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదవండి సమాజంలో ఆదర్శంగా నిలవండి

**ములుగు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిరి సమాజంలో మంచి పేరును సాధించుకోవాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని క్షీరసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలు బాగున్నాయని కితాబిచ్చారు. రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10 జిపిఏ సాధించిన వారికి తగిన ప్రోత్సాహకాలతో పాటు పాఠశాలలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు తెలియజేసినట్లు గుర్తుచేశారు. కెబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొన్యాల బాల్‌రెడ్డి విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు వంటేరు శ్రీనివాస్‌రెడ్డి, మాధవి, రజనికుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న హజ్ సొసైటీ నాయకులు

## సిఎం కెసిఆర్ ముస్లింలకు పెద్ద పీట

### హజ్ సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఖమ్రుద్దీన్, ఫక్రుద్దీన్

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ ముస్లింలకు పెద్దపీట వేస్తున్నారని సిద్దిపేట హజ్ సొసైటీ అధ్యక్షుడు ఖమ్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఫక్రుద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ మంగళవారం వారు మాట్లాడుతూ, హజ్ యాత్ర వెళ్లేవారికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీపై పంపించడమే కాకుండా అవసరమైన ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. జిల్లాలో హజ్‌యాత్రకు వెళ్లేవారు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. హజ్‌యాత్ర వెళ్లేందుకు సిద్ధమై వ్యాక్సిన్ వేసుకోలేనివారు ఉంటే సిద్దిపేటలోని స్టార్ ఇంటర్‌నెట్‌లో సంప్రదించాలన్నారు. వ్యాక్సిన్ ఇచ్చి హజ్ యాత్రకు పంపేందుకు సిద్దిపేట హజ్ హౌస్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 70 ఏళ్ల పైబడిన ముస్లింలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికి ఎలాంటి డ్రా లేకుండా నేరుగా హజ్‌యాత్రకు పంపేందుకు సొసైటీ తీర్మానించిందన్నారు. ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరా లకు 9490524044, 9848064684, 9440155741నంబర్లను సంప్రదించాలన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షులు అలీం సర్వర్, మహ్మద్ ఫయాజ్, మొహిద్దిన్, అన్వర్ హుస్సేన్, ముస్తీకరీం పటేల్, సాహిద్ పాల్గొన్నారు.

## విశ్వకర్మ కులవృత్తులకు కార్పొరేట్ దెబ్బ

**హుస్నాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** జీవనోపాధి నిమిత్తం కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న విశ్వకర్మ కులవృత్తుకారులకు గోరుచుట్టుపై రోకటిపోటులా కార్పొరేటీకరణ దాడిచేస్తూ వారి జీవన స్థితిగతులను చిన్నాభిన్నం చేస్తున్నాయని అఖిలభారతీయ విశ్వకర్మ పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడకుంటూ తమ జీవనానికి ఆర్థిక సాయమందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై కొత్తపల్లి సత్యనారాయణ వివరిస్తూ కులవృత్తులను కార్పోరేట్ సంస్థలైన ఐకియా ఫర్నిచర్‌వర్క్స్,ఆగ్రోటెక్నాలజీ,శక్తిమాన్ పరికరాల ఉత్పత్తి సంస ్థలు కెఎఫ్ హోల్డింగ్ లాంటి భవన నిర్మాణ సంస్థలు జ్యూవెల్లరీ తయారీను ప్రభుత్వాలు అడ్డుకుని ఉపాధిని కులవృత్తుల వారికి అందించేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు,దింతో పాటు 50ఏళ్ళు పైబడిన వారికి విశ్వకర్మవృత్తి నిపుణులకు నెలకు మూడు వేల రూపాయ లను ఫంచన్‌గా అందించాలని విన్నవించుకున్నారు. కార్యక్రమంలో కందారపు రాజమౌళిచారి, ఎగ్గోజు వెంకటేశ్వరాచారి, ఎగ్గోజు రవీంద్రాచారి, ఎగ్గోజు సుదర్శానాచారి,తిప్పారపు రమేష్ తదితరులున్నారు.

## పశు సంపద ఉత్పత్తి ప్రభుత్వ లక్ష్యం

**గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** మేలుజాతి పశుసంపద ఉత్పత్తి ప్రభుత్వ లక్ష్యమని పశువైద్య శాఖ ఏడి డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లిలో ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భకోశ వ్యాధి నివారణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామీణ ప్రాంతాల్లో రైతులను చైతన్యం చేస్తూ పశువులు, గేదెలు, జీవాలకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. నాణ్యమైన పాలను అందించడమే లక్ష్యంగా పశువులకు సోకే వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో గోపాలమిత్రలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి

**గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతోనే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి జరిగిందని చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోనే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రోల్‌మోడల్‌గా ఉందన్నారు. 13 మంది కౌన్సిలర్లు గైర్హాజర్ కావడంతో 7 మంది కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, గోపాల్‌రెడ్డి, బొగ్గుల చందు, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, పంబాల అర్చనశివకుమార్, కో-ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, నంగునూరి విజయలక్ష్మి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## చేపల వేటకు వెళ్లి వక్తి గల్లంతు

**బెజ్జంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతైన సంఘటన మంగళవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో చోటు చేసుకుంది. దాచారం గ్రామానికిచెందిన రోడ్డబోయిన పోచయ(68) అనే వ్యక్తి గ్రామంలో గల రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చేపల వేటకు వినియోగించే తెప్పే బోర్లా పడడంతో నీటిలో మునిగిపోయినట్లు తెలిపారు. గజ ఈతగాళ్ల సహాయంతో చెరువులో గల్లంతైన వ్యక్తి అచూకి కోసం వెతుకుతున్నట్లు పోలీసులు వివరించారు.

## హత్యా కేసును ఛేదించిన పోలీసులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని ఏడుపాయల సమీపంలో జనవరి 15వ తారీఖున హత్యకు గురైన వ్యక్తి కేసును ఛేదించినట్లు మెదక్ సిఐ విజయ్ పేర్కొన్నారు. సిఐ కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ పట్టణంలోని శివప్పనగర్‌కు చెందిన రంగస్వామి (60) పూజలతో పాటు బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుంటాడన్నారు. తన వాహనంపై జనవరి 9న సంగారెడ్డి జిల్లా జోగిపేటకు వచ్చి పోచమ్మ ఆలయం వద్ద స్వీపర్‌గా పని చేస్తున్న జోగిపేటకు చెందిన నర్సింలుతో స్నేహం కుదిరిందన్నారు. ఇద్దరు కలిసి జనవరి 13న ఏడుపాయలకు చేరుకోగా అటుగా వచ్చిన ఓ భక్తుడు రంగస్వామితో పూజలు చేయించుకుని 8వేల రూపాయలను దక్షిణగా ఇచ్చాడన్నారు. దక్షిణగా వచ్చిన 8వేలలో తనకు 4 వేలు ఇవ్వాలని కోరగా అందుకు రంగస్వామి నిరాకరించడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇద్దరు కలిసి వైన్స్ దుకాణానికి వెళ్లి మద్యం కొనుగోలు చేసి మద్యంసేవించి తిరిగి ఘనపూర్ ప్రాజెక్టు వద్దకు చేరుకుని తిరిగి నర్సింలు డబ్బులు అడిగాడన్నారు. ఇద్దరి మధ్య గొడవ జరగడంతో నర్సింలు అక్కడే ఉన్న బండరాయితో రంగస్వామిపై దారి చేసి హతమార్చాడన్నారు. రంగస్వామిని హత్య చేయడంతో పాటు అతని వద్ద ఉన్న 18వేల రూపాయలను, సెల్ ఫోన్‌తో పాటు బైక్‌ను తీసుకుని అక్కడి నుంచి నర్సింలు పరాయయ్యాడన్నారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని జనవరి 15న పోలీసులు కనుగొని ఆరా తీయగా మృతి చెందిన వ్యక్తి రంగస్వామిగా పోలీసులు గుర్తించి సెల్ ఫోన్ ఆధారంగా నిందితుడు నర్సింలును అదుపులోకి తీసుకుని విచారించగా హత్య ఉదంతాన్ని వివరించాడన్నారు. హత్యకు గురైన రంగస్వామికి బార్య లక్ష్మీదేవితో పాటు ముగ్గురు కుమారులు, కూతరు ఉన్నారన్నారు. మంగళవారం నర్సింలును అదుపులోకి తీసుకుని రామాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.



పోలీసుల అదుపులో నిందతుడు



మాదిగల సంగ్రామ యాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

## మాదిగల సంగ్రామ యాత్ర ప్రారంభం

**జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల సంగ్రామ యాత్ర రెండవ విడతలను మంగళవారం ప్రారంభించారు. పట్టణంలోని జాతీయ రహదారిపైగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఎంఎస్‌పి నాయకులు అబ్రహాంమాదిగ ఆధ్వర్యంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం జహీరాబాద్ అధ్యక్షులు నవీన్ కిందిదొడ్డి జండా ఊపి యాత్రను ప్రారంభించారు. మార్చి 15న జిల్లాలోని పటాన్‌చెరువులో జరిగే హైద్రాబాద్ ముంబాయి రహదారి దిగ్బందన కార్యక్రమానికి ఎమ్మార్పీయస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామిక వాదులు పెద్దఎత్తున తరలిరావాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్దతను కల్పిస్తామని చేసిన హామీని నిలపుకోవడంతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో అయిని తన మాటలను నిలుపుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ మైసగళ్ల బుచ్చేంద్ర యాదిగ, కో-కన్వీనర్ చిరంజీవిమాదిగ, జిల్లా కన్వీనర్ పట్లోళ్ల వెంకటేశ్, జహీరాబాద్ నాయకులు జైరాజ్, పులేగరి సుకుమార్, రాంచెందర్, అలిగె రాజు, సంగేరి మురళి, సంగేరి విజయ్, తుమ్మళ్ల యాదగిరి, దేవులపల్లి మహేష్, పొట్టగళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కళాశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని తారే ప్రభుత్వ డిగ్రి కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విత్ యు ఫౌండేషన్ హైద్రాబాద్ వారి సహకారంతో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ నేతృత్వంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సదర్భంగా ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా అవి చెట్లుగా పెరిగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని, చెట్ల పెంపకంతో సమాజానికి కలగే లాభాలపై వివరించారు. నాటిన మొక్కలకు నీరందించేందుకు డ్రిప్ సౌకర్యం కల్పించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఎండాకాలంలో చెట్టు ఎండిపోకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. మొక్కలను నాటడమే కాకుండా చెట్ల పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు తారా కళాశాలకు గ్రీన్ చాంపియన్ అవార్డు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ, డాక్టర్ సిద్దులు, డాక్టర్ అభిజిత్ శివడిప్పి, అధ్యాపకులు డాక్టర్ విజయ్, పరిహిమియా, శ్రీధర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## బీరప్ప జాతర మహోత్సవాల్లో పాల్గొన్న బిజెపి నేతలు



బీరప్ప జాతరలో సింగాయిపల్లి గోపి, మల్లేష్‌గౌడ్, రఘువీరారెడ్డి

**కొల్చారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కొల్చారం మండలం ఏటిగడ్డ మాందాపూర్ గ్రామంలో ఘనంగా జరుగుతున్న బీరప్ప స్వామి జాతర మహోత్సవాల్లో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయి పల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బీజేపీ అధ్యక్షులు దయాకర్‌గౌడ్, శివ్వంపేట మండల బీజేపీ అధ్యక్షులు నల్ల రవిగౌడ్, బీజేపీ నాయకులు వెంకట్, శేఖర్, నర్సింలు, కొత్త కురుమ యాదయ్య, బీజేపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములపై సంపూర్ణ హక్కులు కల్పించాలి

**-ఎమ్మార్పీఎస్ టీఎస్ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ మాదిగ**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**కొల్చారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉన్న అసైన్డ్ భూములకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణమైన హక్కులు కల్పించి వారు ఆర్థికంగా ఎదగడంలో దోహదపడాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ అన్నారు. ఈ మేరకు మంగళవారం కొల్చారం తహశీల్దార్ చంద్రశేఖర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామంటూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం కాదని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చి వారికి సంపూర్ణమైన యాజమాన్య హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలకు ముందే అసైన్డ్ భూములకు పట్టాలు పంచే కార్యక్రమం మొదలుపెట్టిన తరువాతే ఓట్ల కోసం ప్రజల వద్దకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు గొషికె యోహాన్ మాదిగ, నాయకులు కర్రె లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ మండలంలో ఘనంగా సైన్స్ డే..

**టేక్మాల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల బొడ్మట్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయంగా సైన్స్‌ప్రాజెక్ట్ నమునాలను, వర్కింగ్ మాడల్‌లను తయారుచేసి ప్రదర్శించారు. చేసిన నమోనల గూర్చి విద్యార్థులకు చక్కగా వివరించి చెప్పారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో భారత సైంటిస్ట్‌ల గురించి ఉపాన్యాసించారు. చక్కన ప్రతిభ కనభర్చివిద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చయ్య, సైన్స్ ఉపాధ్యాయులు శివశంకర్, ఇందిర, ఉపాధ్యాయులు అర్చన, రాణీలు పాల్గొన్నారు



పాఠశాలలో సైన్స్ నమోనాలపై ప్రదర్శిస్తున్న దృశ్యం



సదాశివపేటలో సైన్స్‌డే నిర్వహిస్తున్న దృశ్యం



ఆంథోని పాఠశాలలో...



కుర్తివాడలో సివిరామన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



చాల్కి పాఠశాలలో

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫేయిర్ ఎంతో దోహదపడుతుందని జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్నభాస్కర్ అన్నారు. మంగళ వారం జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలోని రేజింతల్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో సైన్స్ ఫేయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయగా జడ్పీటిసి స్వప్న ఎంఇఓ మారుతిరాథోడ్, సర్పంచ్ కుత్బోద్దిన్, కాంప్లెక్స్ హెచ్ఎం ధన్నారం కృష్ణకుమార్, ప్రధానోపాధ్యాయులు సఫియ సుల్తానా, జ్యోతిలతో కలిసి సైన్స్ ఫేయిర్‌ను ప్రారంభించారు. సైన్స్‌ఫేయిర్‌లో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని చాటేలా ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు, గ్రామస్థులకు తాము ప్రదర్శించినప్రదర్శనలతో కలిగే ప్రయోజనాలపై కూలంకుషంగా వివరించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాల్సి రోజులు ఇవి అని పేర్కొన్నారు. క్రమ శిక్షణతో అభ్యసిస్తే భవిష్యత్తు బంగారు మయంకావడం తధ్యమన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు రవి, లాలయ్య, నజీర్, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శివంపేటపాఠశాలలో సైన్స్‌ఫెయిర్‌ను తిలకిస్తున్న ఎస్ఎంసి చైర్మన్

**శివంపేటలో...**

**చౌటకూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని మంగళవారం మండలంలోని శివంపేట గ్రామంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను గ్రామస్థులు, పోషకులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, ప్లాస్టిక్ నివారణకు చర్యలు, జనుముతో సంచుల తయారీ, రక్త వర్గాల నిర్ధారణ పరీక్షలు, పెరిస్కోప్ తయారీ ఆలుగడ్డ నుంచి విద్యుత్ తయారుచేయడంలాంటి ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్బంగా క్విజ్ పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్య క్రమంలో ఎస్ఎంసీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యా యులు పి మల్లేశం, అబ్దుల్‌ఖదీర్, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

**చేర్యాల పాఠశాలలో...**

**కంది, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పలు అంశాలపై సైన్స్ మోడల్స్‌ను ప్రదర్శించారు. సైన్స్ ప్రాముఖ్యతను తెలిపేలా విద్యార్థులు తమ ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్బంగా మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చు కోవాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకరాజయ్య, ఉపాధ్యాయులు సోమ శేఖర్, ప్రభు, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మయ్య, స్వప్న, మీనాక్షి, శోభ, నిర్మల, రాజు, సంజీవ్, ధన్‌రాజ్, రాములు, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

**శాంతినికేతన్...**

**సదాశివపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ దేశంలో ఎంతో మంది సైంటిస్టులు ఎన్నో జాతీయ బహుమతులు తెచ్చుకోవడం జరిగిందన్నారు. చాలా మంది సైంటిస్టులకు నోబెల్ బహుమతులు వచ్చినప్పటికి సైంటిస్ట్ సి.వి.రామన్ కాంతికిరణాలను కనుక్కోవడం జరిగింది. వారి ప్రయోగం ప్రజలకు ఉపయోగకరంగా ఉండటం ద్వారా వారికి ఫిబ్రవరి 28వ తేదీన నోబెల్ బహుమతి రావడం జరగడంతో ఈ రోజు జాతీయ సైన్స్‌దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. శాంతినికేతన్ విద్యాలయంలో ఈ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులకు, అభిమానులకు, విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**ఆంథోని పాఠశాలలో...**

**సదాశివపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని సెయింట్ ఆంథోని హైస్కూల్‌విద్యార్థులు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖ శాస్త్రవెత్త సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనను పోషకులు, పలువురు సందర్శించి విద్యార్థుల ప్రతిభకు మంత్రముగ్దులయ్యారు. సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల చైర్మన్ ఆంథోనిరెడ్డి నేతృత్వంలో రాకెట్ స్పేస్ సెంటర్, ప్లానిటోరియం, రోబోటిక్ సిస్టమ్, నీటి వనరులు, భారతీయ పండగల సంస్కృతిని ప్రతిభింపచేసే దేవతామూర్తుల సన్ని విదేశాలు, దేశానికి వెన్నుముకయగు రైతు విధి విధానాలతో పాటు అతడు పండించే పంటలు వాటి అమ్మకపు విధానాలను విద్యార్థులు చూడముచ్చటగా ప్రదర్శించారు. వివిధ రంగాలలో నేటి కాలానికి అనుగుణంగా తోడ్పడే సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం ఏ రకంగా ఉపయోగించుకోవాలో పిల్లలు తమ ప్రదర్శనలో చక్కగా చాటి చెప్పారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో చైర్మన్ ఆంథోనిరెడ్డి, ప్రిన్సిపాల్ శోభారెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొనగా విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు.

**పాపన్న మండలంలో...**

**పాపన్నపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటతోపాటు మండలంలోని కుర్తివాడ, నాగసాన్‌పల్లి ఉన్నత పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు సివి రామన్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులర్పించారు. సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, అంజాగౌడ్, శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు బి అశోక్‌కుమార్, శశికుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్‌లో విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనను ఎంఇఓతో కలిసి తిలకిస్తున్న జడ్పీటిసి



కందిలో మాట్లాడుతున్న హెచ్ఎం వెంకటరాజయ్య

**చాల్కి పాఠశాలలో...**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని చాల్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర అంశంపై వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. గ్రామంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు 40 ఎగ్జిబిట్స్‌లను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయుఉలు సాయిలు, విశాల, ఫయాజ్, ఎస్ సుకుమార్, బాల్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

## శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మండప నిర్మాణానికి భూమి పూజ

**నర్సాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పెద్దచింతకుంట శివారులో వెలిసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద మంగళవారం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మండప(షెడ్) నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈసందర్బంగా నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం సభ్యులు కమ్మరి కృపాచారి, సదానందచారి, అంజయ్యచారి. నరేందర్ చారి తదితర సభ్యులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసి శ్రీ యజ్ఞ మండప నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని కోరారు. ఈమేరకు స్పందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మండప(షెడ్) నిర్మాణానికి ఎమ్మెల్యే నిదుల నుండి 6 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద చింతకుంట సర్పంచ్ గుండెశివకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఫైడి శ్రీధర్ గుప్త, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, తదితరలు పాల్గొనగా వీరబ్రహ్మేంద్ర స్వామి పూజారి రాంచంద్రయ్యచారి, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం సభ్యులు కమ్మరి కృపాచారి, సదానంద్‌చారి అంజయ్యచారి, నరేందర్‌చారి, నర్సింహ్మాచారి, శ్రీరాములుచారి, లింగంచారి, నరేందర్‌చారి, దశరథచారి తదితర కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మూసాపేటలో బిజెపి కార్నర్ మీటింగ్



మాట్లాడుతున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌కు నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం హయాంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలయజేయడానికి ఈ కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తు వారిని చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజు నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు, శక్తి కేంద్రం సహ ఇంచార్జీ బాస్కర్, సంజీవ్‌రెడ్డి, భూత్ అధ్యక్షులు శ్రీనివాస్, మల్లేష్, మహేశ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కొత్త విషయాలను తెలుసుకోవాలి

**కొల్చారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన ఉండడమే కాకుండా అందులోని విషయాలను సమగ్రంగా సృజనాత్మకత ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవాలని కొల్చారం ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, రంగంపేట గ్రామ సర్పంచి బండి సుజాత రమేష్‌లు అన్నారు. మంగళవారం కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రమీల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన 72 ప్రయోగాలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను కొల్చారం ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, సర్పంచి బండి సుజాత రమేష్‌లు పాఠశాల ఉపాధ్యాయులు ఖదీర్ అలీతో కలిసి పరిశీలించి ప్రదర్శనల ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రమీల మాట్లాడుతూ సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజున భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అనంతరం ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, సర్పంచి బండి సుజాత రమేష్‌లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖదీర్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంపీపీ మంజుల కాశీనాథ్, సర్పంచి సుజాత రమేష్



మాట్లాడుతూ ఇల్లందు రమేశ్, హెచ్‌వి.రమణారావు

## టిడిపికి పూర్వ వైభవం తీసుకొస్తాం

**మెదక్ పార్టమెంటరీ అధ్యక్షుడు ఇల్లందు రమేశ్**

**నర్సాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఇంటింటికి తెలుగదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం తెచ్చి పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తామని ఆ పార్టీ మెదక్ పార్టమెంటరీ అధ్యక్షులు ఇల్లందు రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టిడిపి పూర్వవైభవాన్ని తీసుకువస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందన్నారు. అప్పటి టిడిపి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మండలాల ఏర్పాటు వంటి చేశారని తెలిపారు. అనంతరం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటి రంగానికి పెద్దపీఠవేసి హైదరాబాద్‌ను హైటెక్ సిటిగా మార్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మెదక్ ప్లామెంటరీ అధ్యక్షులు ఇల్లందు రమేశ్ తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ హన్మంతు వెంకట రమణారావు, టిడిపి మండల అధ్యక్షులు సంతోష్‌గుప్త, జిల్లా నాయకులు కొండికుమార్, నాయకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విష్ణు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ తదితరులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పిబ్రవరి 28న విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయోగించి తయారుచేసిన ఆవిష్కరణలను గోడపత్రికలను పాఠశాలలో ప్రదర్శన కోసం ఉంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బివిఆర్‌ఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె, కళాశాల ప్రతినిదులు బాపిరాజు, కార్తీక్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు జామి, విశ్వనాథ్‌వర్మ, లక్ష్మికాంత్, కీర్తి, సువర్ణ, సతీష్ ఉపాధ్యాయ బృందం అధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ముఖ్యఅతిథులు సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విధ్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి వాటి వివరాలను అడిగి తెలుసుకన్నారు. ఉత్తమ ప్రతిబ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు. ఇందులో బాగంగా గత వారం రోజులుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 3 వతరగతి విధ్యార్థుల నుండి 9 వ తరగతి విధ్యార్థులకు వివిద పోటీలను నిర్వహించగా ఈపోటీల్లో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్తానాల్లో గెలిపోందిన విధ్యార్తులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

## రైతులకు వ్యవసాయంపై అవగాహన

**పాపన్నపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మండలంలోని పొడుచన్‌పల్లి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం అధికారులు రైతులకు పంట రుణాలపై రుణ మాఫీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి చేరుకున్న రైతులకు ఉద్దేశించి ఆయా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ రైతులు వెంటనే తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంంలో జేడిఏ మాట్లాడుతూ పంట రుణాలను రెన్యూవల్ చేయించుకున్నా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆరుట్లలో డబుల్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు నర్సింలు**

**కంది, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని ఆరుట్లలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసి అర్హులైన గ్రామస్థులకు కేటాయించాలని సిపిఐ జిల్లా కమిటి సభ్యులు ఎం నర్సింలు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ ఇండ్లను సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్బంగా నర్సింలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాటలు హామీలు బారెడు, అమలు చారెడు అన్నట్లుగా ఉందని విచారం వ్యక్తం చేశారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలు ఇంకెపుడు పూర్తవుతాయని అధికారులను ప్రశ్నించారు. నిణ్యత లేకుండా ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, గృహ ప్రవేశానికి ముందే ఇండ్ల కిటికీలు, గోడలు కూలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయకుంటే అర్హులతో కలిసి గ్రామంలో ఉద్యమానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, నాయకులు బి శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం



ఉపాధ్యాయులైన విద్యార్థులు

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మండలపరిధిలోని బద్దారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోగా సాయితేజ, ప్రధానోపాధ్యాయురాలుగా పవిత్ర, ఉపాధ్యయులుగా వైష్ణవి, విజయలక్ష్మి, మానస, మౌనిక, అక్షర, మానస, మనస్వినిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాష్, ఉపాధ్యాయులు నవనీత, శ్వేత, ఆనంద్‌లు పర్యవేక్షించారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మురళీయాదవ్

**కొల్చారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త సాదుల దుర్గాప్రసాద్ మాతృమూర్తి మరణించిన విషయం తెలుసున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దాది అన్నయ్య, కిష్టాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జి వడ్ల చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు ఎంచర్ల శేఖర్ యాదవ్, సాదుల ఊషయ్య, కిష్టాపూర్ బీజేపీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ముగిసిన సద్గురు ధామ ఆశ్రమ ఉత్సవాలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** హిమాలయాలకు చెందిన సిద్దయోగి శ్రీకృష్ణానందజీ మహారాజ్ ఆధ్వర్యంలో సద్గురు ధామ ఆశ్రమం చిప్పల్‌తుర్తిలో చివరిరోజు మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా హవాన్‌పూజన్ బ్రహ్మదీక్ష శ్రీరామ్‌కథ, సద్గురు అమృతవాణి వంటి కార్యక్రమాల్లో శ్రీ కృష్ణానందజీ మహారాజ్ పాల్గొని పూజలు చేయడం జరిగింది. కబీర్ సేనా రాష్ట్ర అధ్యక్షులు చత్రునాయక్, సంధ్యారాణి దంపతులు మహయజ్ఞం నిర్వహించారు. దీంతో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసీ సదంధ్యరాణి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచి రవి

**శివ్వంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో మంగళవారంకంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచి పెద్దపులి రవి ఇంచార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి ప్రియాంక అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా సర్పంచి రవి మాట్లాడుతూ కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి నర్సమ్మ దుర్గయ్య, వైద్యులు ప్రియాంక, అంజత్, ఏఎన్‌ఎంలు చిన్న లక్ష్మి, వీణ, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆశా వర్కర్లు లక్ష్మి, మంజుల, అంజలి, నిర్మల, స్థానిక నాయకులు సంద్ర సుదర్శన్, ఏసు స్వామి తదితరులు పాల్గొన్నారు.